నాటిన మొక్కలను సంరక్షించుకోవాలి

-ఎమ్మెల్యే మెతుకు ఆనంద్,కలెక్టర్ నారాయణ రెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : హరితహారంలో నాటిన మొక్కలను కాపాడుకొని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అనంతగిరి రిజర్వ్ ఫారెస్ట్‌లో అటవీ శాఖ ఏర్పాటు చేసిన తెలంగాణ హరితోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని వేయి మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు రామ్ రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ,జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ ,ఆర్డిఓ విజయ కుమారి,దారుర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్,ప్రజాప్రతినిధులు, అధికారులు నాయకులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనంద్ మాట్లాడుతూ...రాష్ట్రంలో సుమతూల్యత వాతావరణం కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం హరిత కార్యక్రమాలు చేపట్టిందన్నారు.నీరు,ఆహారం లేకుండా కొంతకాలం బ్రతకవచ్చని గాలి లేకుండా నిమిషాల్లో చనిపోతామని తెలియజేస్తూ స్వచ్ఛమైన ప్రాణావాయువును అందించేందుకు అటవి ప్రాంతంలో ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.అనంతరం కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ....భూమిమీద జీవరాశి మనుగడకు ఆధారం అటవీ సంపద అని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.అభివృద్ధి అంటే భవనాలు నిర్మించుకోవడం కాదని ఉన్న వాతావరణంలో కాపాడుకోవడమేనని ఆయన అన్నారు.భవిష్యత్ తరాలకు మంచి అనుకూల వాతావరణాన్ని కల్పించే దిశగా హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు పెంచడంతో పాటు వాటిని సంరక్షించుకోవడానికి ముందుకు రావాలని కలెక్టర్ కోరారు.జిల్లాలో సుమారు 40 లక్షల మొక్కలు పెంచడంతో పాటు వాటిని కాపాడే దిశగా ప్రజలు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అటవీశాఖ నర్సరీల నిర్వహణలో మెరుగైన సేవలు అందిస్తున్న వన సేవకులు రాములు, చంద్రకాంత్,ప్రభాకర్,శంకరయ్య,మొగులయ్య,వెంకటయ్యలను అతిథులు సన్మానం చేసి మెమొంటోళ్లను అందజేశారు.అదేవిధంగా పర్యావరణ పరిరక్షణపై వ్యాసరచన పోటీల్లో పాల్గొని ప్రథమ,ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచిన కేజిబివి,బృంగి పాఠశాలల బాలికలు హర్షిత,భార్గవి, శ్రీవల్లీ, సుచిత్ర,మోసిని,మిత్రా ,లాస్యలకు అతిథులు బహుమతులు అందజేశారు.

కలెక్టరేట్ ఆవరణలో హరితహారం

తెలంగాణ హరితోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్లో వివిధ రకాల మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్,కలెక్టరేట్ పరిపాలన అధికారి అమరేందర్,మిషన్ భగీరథ బాబు,శ్రీనివాస్,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామిరెడ్డి,అధికారి కోటాజి,డిఎస్సి డివో మల్లేశం,మైనార్టీ సంక్షేమ అధికారి సుధారాణి,ఇరిగేషన్ ఇఇ హెప్సీనాథ్,మెప్మా పీడీ రవి కుమార్, సిపిఓ నిరంజన్ రావులతో పాటు వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఉరివేసుకొని బిటెక్ విద్యార్థి ఆత్మహత్య

శంకర్‌పల్లి, జూన్ 19 ప్రభాతవార్త: శంకర్‌పల్లి మండలంలోని చందిప్ప గ్రామానికి చెందిన బిటెక్ 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థి కడకంచి హరికృష్ణ (22) తన పొలం వద్దే వేప చెట్టుకు ఉరివేసుకుని చనిపోయాడు. తన ఆరోగ్యం బాగా లేక చనిపోతున్నానని తండ్రి విద్యాసాగర్‌ను ఉద్దేశించి జేబులో సూసైడ్ లెటర్ రాసి పెట్టుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇందుకు సంబంధించి శంకర్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హరికృష్ణ గత కొంతకాలంగా గుండెనొప్పితో బాధపడుతూ ఎవరికి చెప్పకుండా మాత్రలు వాడుతున్నాడు. ఈ నెల 18 ఆదివారం హరికృష్ణకు గుండెనొప్పి రావడంతో శంకర్‌పల్లిలోని గోకుల్ ఆసుపత్రిలో చూపించగా అక్కడి వైద్యులు మాత్రలు ఇచ్చారు. తన కేమైనా అవుతుందేమోననే భయంతో అర్ధరాత్రి రెండు గంటల సమయంలో ఇంట్లో నుంచి పొలం వెళ్లి వేప చెట్టుకు ఉరివేసుకుని చనిపోయాడు. సారీ నాన్న, నా ఆరోగ్యం బాగా లేక చనిపోతున్నాను అని సూసైడ్ నోట్ జేబులో పెట్టుకుని చనిపోయాడు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని శంకర్‌పల్లి పోలీసులు తెలిపారు.

ఓటింగ్ యాత్రాలను పరిశీలించిన కలెక్టర్

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : జిల్లాలో రాబోయే ఎన్నికల నిర్వహణ నిమిత్తం ఉపయోగించే ఈవిఎంలు,వివిప్యాట్స్,కంట్రోల్ యూనిట్ల బ్యాలెట్ యూనిట్ల మొదటి స్థాయి తనిఖీని సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం పక్కన గల ఈవీఎం గోడౌన్‌లో భద్రపరిచిన ఓటింగ్ యంత్రాలను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, పరిశీలించారు.అదేవిధంగా వికారాబాద్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో గల స్ట్రాంగ్ రూములను అదేవిధంగా ఎన్నికల ప్రక్రియ నిమిత్తం ఉపయోగించుకునే దిశగా మేరీ నాట్ స్కూల్,శ్రీ అనంతపద్మ నాభ కళాశాల భవనాలను,పరిసరాలను అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,ఆర్డివో విజయ్ కుమారి,తహసీల్దార్,రవీందర్ రెడ్డిలతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిశీలించారు.

మహేశ్వరం నియోజకవర్గానికి

కెసిఆర్ వరాలు జల్లు

సభలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

మహేశ్వరం, జూన్19(ప్రభాతవార్త)

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మహేశ్వరం నియోజకవర్గానికి భారీగా వరాలు ప్రకటించారు. హరితాహరోత్సవ కార్యక్రమం అనంతరం మహేశ్వరం నియోజకవర్గం తుమ్మలూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటులచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం ప్రజలకు నగరంలోని బిహెచ్ఎల్ నుంచి నేరుగా మహేశ్వరం కందుకూర్ మండలాల ప్రజలకు మెట్రో రైలు సాదుపాయం ఏర్పాటు చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. ఈ సంధర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలో కొత్తగా మెడికల్ కాలేజి ఏర్పాటు చేస్తామని ఈ కాలేజిని నియోజకర్గంలో ఎక్కడ ఏర్పాటుచేసా ్తరనే విషయాన్ని సబితాఇంద్రారెడ్డికి వదిలిపెడుతామన్నారు. ముఖ్యమంత్రిని స్థానిక శాసన సభ్యురాలు మంత్రి పి సబితాఇంద్రారెడ్డి నియోజకవర్గంలో నెలకోన్న సమస్యలను తరుచుగా వివరిస్తున్న విషయం అందరికి తెల్సిందే ఇటీవల మంత్రి సబితా ఇంద్రారెడ్డి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు ఏర్పాటుచేస్తున్న మెట్రో రైలును తుక్కుగూడ వరకు ఏర్పాటుచేయాలని రాష్ట్ర పట్టణభివృద్ధి శాఖ మంత్రి కేటిఆర్ దృష్టికి తేవడం ఈ విషయాన్ని స్వయంగా మంత్రి సబితాఇంద్రారెడ్డి కూడా ప్రకటించారు. స్థానికంగా ఈ మధ్య కాలంలో మహేశ్వరం,కందుకూర్ ప్రజల కొరికి మెరకు మంత్రి సబితాఇంద్రారెడ్డి కొత్తగా మెట్రో రైలును మరింత దూరంగా పొడిగించాలని కోరడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రసంగలంలో మహేశ్వరం,కందుకూర్ వరకు బిహెచ్ఎల్ వరకు మెట్రోను పొడగించడానికి శ్రీకారం చుడుతామని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిధులు కూడా కేటాయిస్తామన్నారు. ఇక మహేశ్వరం నియోజకవర్గానికి మరోతలమానికంగా మెడికల్ కాలేజిని మంజూరు చేస్తామని అయితే ఈ మెడికల్ కాలేజిని రాష్ట్ర మంత్రి సబితాఇంద్రారెడ్డి నియోజకవర్గంలో ఎక్కడ ఏర్పాటు చేస్తారో అవకాశాన్ని ఆమేకే వదిలిపెడుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.ఇదిలా ఉండగా ఈ ప్రాంతంలోని 65 గ్రామ పంచాయతీలకు ఒకోక్క గ్రామ పంచాయతీకి 15 లక్షల చోపున ప్రతేక నిధులు విడుదల చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.ఇక నియోజకవర్గంలోతుక్కుగూడ, జల్‌పల్లి,మున్సిపాల్టీలకు, 25 కోట్లుచోప్పున. మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పోరేషన్లకు 50 కోట్ల చోప్పున ప్రతేక నిదులు కేటాయిస్తున్నట్లు కేసీఆర్ సభలో హర్షధ్వనాల మధ్య ప్రకటించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లోని వ్యవసాయ భూములకు పాలమూర్ ప్రాజెక్టు ద్వారా సాగు నీరు అందిచంచడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన ప్రకటించారు.తుమ్మలూర్ గ్రామ పంచాయతీలో నూతనంగా కమ్యూనిటీ భవన నిర్మాణానికి కోటి రూపాయాలు తక్షణమే విడదల చేస్తామన్నారు. ఇక స్థానికంగా విద్యుత్ కొరత వంటి సమస్యలు ఉండకుండా కొత్తగా సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుడుతున్నాట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖమంత్రి సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ రా ష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ ప్రాంతం అనేక రంగాలో అభివృద్ధి పథంలో దూసుకపోతుందని ఆమే పేర్కొన్నారు.కేసీఆర్ పోరాట పలితంగా రాష్ట్రం నేడు వ్యవసాయరంగంలో ఎంతగానే అభివృద్ధి సాదించందని పాడువడిన, నెర్ర భారీన భూములు నేడు సాగులోకి రావడంతో వేలాది మంది పేద రైతులు సాగుచేసుకోవడంతో జీవనం సాగిస్తున్నారని అన్నారు.గతంలో చెరువులు కుంటలు ఎండిపోయి బీడు భారీ కనిపించేవన్నారు.నేడు పచ్చని పైర్లతోశోభయమానంగా కనిపిస్తున్నాయని ఆమే పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకర్గం అనేక రంగాల్లో అభివృద్ధిలో దూసుపోతుందన్నారు. ఈ మధ్యకాలంలో తుక్కుగూడ, మహేశ్వరం, పలు మున్సిపాల్టీల్లో జనాభ శరవేగంగా పెరుగుతుందని మంత్రి వివరించారు. పారిశ్రామికంగా షాబాద్ తుక్కుగూడ ప్రాంతాలు ప్రగతి పథంలో నడుస్తున్నాయన్నారు. నగర శివారు ప్రాంతాలు ఎల్‌బి నగర్‌లో తరుచుగా ట్రాఫిక్ జామ్‌గా ఉండెదని ప్రస్థుతం ఫ్లైఒవర్లు, అండర్ పాసులు నిర్మించి ప్రజలకు ట్రాఫిక్ సమస్య లేకుండా చేస్తున్నామని ఆమే తెలిపారు. విద్యా వైద్య తదితర రంగాల్లో రాష్ట్రంలో అంచలంచలుగా అభివృద్ధిలో కొనసాగుతుందని మంత్రి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్నా సంక్షేమ పలాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరీష్,జాయింట్ కలెక్టర్ ప్రతీక్‌జైన్,ఎమ్మెల్యేలు అంజయ్యయాదవ్, జైపాల్‌యాదవ్,ప్రకాశ్‌గౌడ్, మంచిరెడ్డికిషన్‌రెడ్డి,సుదీర్‌రెడ్డి, కాలె యాదయ్య మాజీ శాసనసభ్యుడు, తీగల క్రిష్ణరెడ్డి, కెఎస్ రత్నం, జిల్లా పరిషత్‌చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి, స్థానిక మహేశ్వరం మండల పరిషత్ అధ్యక్షుడు రఘుమారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యాక్షురాలు సునితాఅంద్యనాయక్, తుమ్మలూర్ గ్రామ సర్పంచ్ మద్ది సురేఖకరుణాకర్‌రెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటి చైర్మన్ ఎస్ సురేందర్‌రెడ్డి, కందుకూర్ జడ్పిటిసి సభ్యుడు బోక్క జంగ్గారెడ్డి, మీర్‌పేట మేయర్ దుర్గదీప్‌లాల్‌చౌవన్, తుక్కుగూడ వైస్ మేయర్ వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అంగోత్ రాజ్‌నాయక్, కె యాదయ్య, కె చంద్రయ్యముదిరాజ్, హెచ్ చంద్రయ్య,వి మల్లేశ్ యాదవ్, తామష్‌రెడ్డి,వి యాదగిరిగౌడ్,ఎస్ ఆనంద ము, రాఘు వెందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి..వాటిని సంరక్షించాలి

-కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

-ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలను పెంచాలి

-హరితహారంలో మేడ్చల్ జిల్లా మొదటి స్థానం

-పాల్గొన్న జడ్పీచైర్మన్, జిల్లా కలెక్టర్, పలువురు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 19, ప్రభాతవార్త

మంచి ఆహ్లాదకరమైన వాతావరణం పొందటం కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించాలని, బాధ్యతగా పచ్చదనాన్ని మరింత పెంచాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి సూచించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో హరితోత్సవ కార్యక్రమం సందర్భంగ మంత్రి మల్లారెడ్డి, జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, కలెక్టర్ అమోయ్‌కుమార్‌లు మొక్కలను నాటారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగ హరితదినోత్సవాన్ని నిర్వహించి మొక్కలను వారు నాటారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత హరితహారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని పెట్టిందని అన్నారు. హరితహారం విషయంలో సిఎం కెసిఆర్ పట్టుదలతో ఉండి పచ్చదనాన్ని పెంచి దేశంలోనే తెలంగాణ ఆదర్శంగ నిలిపారన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాలలో ముందుంటుందన్నారు. రాబోయే తరాలకు మంచి వాతావరణం అందించటానికి దూరదృష్టితో హరితహారంను అమలు చేస్తున్నారని అన్నారు. నాటిన మొక్కలను సంరక్షిస్తే మంచి నీడను, మంచి వాతావరణంను అందిస్తాయన్నారు. ఖాళీ ప్రదేశాల్లో మొక్కలను నాటాలని వాటిని సంరక్షించాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో మేడ్చల్ జిల్లా హరితహారంలో మొదటి స్థానంలో నిలవటం సంతోషంగ ఉందన్నారు. జిల్లాకు కేటాయించిన మొక్కలను వంద శాతం నాటి వాటిని సంరక్షించాలని మంత్రి మల్లారెడ్డి అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. తెలంగాణ వచ్చాక జిల్లాలో నాటిన మొక్కలు ప్రస్తుతం చెట్లుగా పెరిగి నీడను ఇస్తున్నాయన్నారు. మొక్కలను పెంచటం వల్ల కాలుష్యం లేని వాతావరణం కల్పించినట్లు అవుతుందన్నారు. జడ్పీచైర్మన్ ఎం.శరత్ చంద్రారెడ్డి మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని అన్నారు. ఆకుపచ్చని తెలంగాణను ఆవిష్కరించటమే ప్రభుత్వ లక్ష్యమని హరితహారంను సిఎం కెసిఆర్ చేపట్టారని అన్నారు. కోట్లాదిగ మొక్కలు నాటటం వల్ల పచ్చదనం విరజిల్లుతుందన్నారు. జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ హరితోత్సవాన్ని విజయవంతంగ నిర్వహిస్తున్నామన్నారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు మొక్కలు నాటటం ఆనందదాయకమన్నారు. ప్రతి గ్రామంలో నర్సరీ, పల్లె ప్రకృతివనం, బృహత్‌పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసి పచ్చదనాన్ని పెంచటం జరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు పచ్చదనం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిఆర్ఓ లింగ్యానాయక్, ఆర్డీఓ రవి, డిఎఫ్ఓ జానకిరాం, వివిధ శాఖల అధికారులు, ఎంపిపిలు డి.ఎల్లుబాయిబాబు, వి.హారికమురళీగౌడ్, జడ్పీటిసిలు ఎం.అనితలాలయ్య, శైలజ, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మొక్కలు నాటిన మంత్రి మల్లారెడ్డి,జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, కలెక్టర్ అమోయ్‌కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు

అధికార పార్టీకి తొత్తుగా మారిన కమిషనర్

-మున్సిపల్ కౌన్సిలర్ సరస్వతి ఆరోపణ

-తనకు రాజకీయాలతో పని లేదు సమస్యల పరిష్కారానికే కృషి.. కమిషనర్ వివరణ

మేడ్చల్, జూన్ 19. ప్రభాతవార్త ః గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ రాములు అధికార పార్టీకి తొత్తుగా మారి ఇతర పార్టీ వారిని కించపరుస్తున్నారని మున్సిపల్ కౌన్సిలర్ సరస్వతి మోహన్‌రెడ్డి ఆరోపించారు. గుండ్లపోచంపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు అందజేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా తూతూ మంత్రంగా నిర్వహించారని ఆమె ఆరోపించారు. ప్రభుత్వ మామాలూ కార్యక్రమాలకు కూడ నానా హంగామా చేసే కమిషనర్ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించిలేదని, క్రీడాకారులను ఎండలో గంటసేపు నిలబెట్టి అవమానించారని ఆమె ఆరోపించారు. అధికార పార్టీ వారిని ఒక రకంగా, ప్రతి పక్షాల వారిని మరోరకంగా చూడటం ఎంతవరకు సమంజసమని ఆమె అన్నారు. అధికారిగా ఉన్న కమిషనర్ ప్రోటో కాల్ పాటించకుండా అధికార పార్టీకి గులాంగిరిగా వ్యవహరిస్తున్నారని, అంత అధికార పార్టీకి గులాంగిరి చేయదలుచుకుంటే కమిషనర్ పదవికి రాజీనామా చేసి, కేసీఆర్ కాళ్లు మొక్కి పార్టీ పదవి తెచ్చుకోవాలని ఆమె అన్నారు. ఎవరికి గులాంగిరి చేయాల్సిన కర్మ నాకు లేదు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ రాములుకౌన్సిలర్ విమర్శకు స్పందించిన కమిషనర్ రాములు మాట్లాడుతూ తాను ఎవరికి గులాంగిరి చేయడం లేదని, ఒక అధికారిగా తనకు అన్ని పార్టీలు సమానమేనని ఆయన అన్నారు. తనను ఉద్యోగం వదిలి వేసి అధికార పార్టీలో ఏదైనా పదవి తెచ్చుకోవాలని కౌన్సిలర్ సరస్వతి తనపై వ్యంగంగా దుర్భాషలాడటం వారి వివేకానికి వదిలిపెడుతున్నానని అన్నారు. తాను కార్యాలయం లోపల అవార్డులు ఇవ్వాలని చెప్పినా కౌన్సిలర్ సరస్వతి గారే హడావిడి చేసి కార్యాలయం ముందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. సరస్వతికి తండ్రి వయస్సున్న నన్ను మామూలు వ్యక్తిలాగ చూసి అవమాన పర్చడం సరికాదని, ఇలాంటి దుర్భాషలను మానుకుని సమస్యల గురించి చెబితే చేయడానికి సిద్దంగా ఉన్నాని, తనకు రాజకీయ రంగు రుద్దవద్దని ఆమెకు హితువు పలికారు.

భూ సమస్యలు పరిష్కరించాలి : సిపిఐ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 19, ప్రభాతవార్త

ప్రజా సమస్యలతో పాటు ధరణి భూ సమస్యలు పరిష్కరించాలని, పేదలకు ఇళ్లస్థలాలు పట్టాలు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు సిపిఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఉప్పరిపల్లిలోని శ్రీపెద్దమ్మ ఆలయం నుంచి కలెక్టరేట్ వరకు సిపిఐ నాయకులు,కార్యకర్తలు,రైతు నాయకులు ర్యాలీగ విచ్చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగ జరిగిన ధర్నాలో జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ మాట్లాడుతూ ప్రధానంగ శామీర్‌పేట మండలంలో ఉన్న ప్రజా సమస్యలను, భూ ధరణి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. పేదలకు ఇండ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలని,డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలన్నారు. అంతాయిపల్లి గ్రామ రైతులకు సర్వేనెంబర్ 87లో 52.20ఎకరాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని, రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదని అన్నారు. నష్టపరిహారం ఇవ్వాలని, ఇళ్ల పట్టాలు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలన్నారు. అర్హులైన వారికి రేషన్‌కార్డులు ఇవ్వాలన్నారు. శామీర్‌పేట లోని సర్వేనెంబరు 1266లో ఇళ్లు లేని వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. నిరుపేదలకు అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలన్నారు. ఉప్పరిపల్లిలో గతంలో ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇచ్చిన వారికి పొజిషన్ చూపాలని ఆయన అన్నారు. శామీర్‌పేటలో భూసమస్య ఉండి ధరణిలో సవరణలు చేయాల్సిన వాటిని పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించటానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సాయిలుగౌడ్ డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో రైతు సంఘం గౌరవాధ్యక్షులు సిహెచ్ దశరథ, పలువురు మండల, గ్రామాల నాయకులు, కార్యకర్తలు,రైతులు కూలీలు, తదితరులు పాల్గొన్నారు. ఆ తరువాత కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌ను కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాన్ని, ధరఖాస్తులను సిపిఐ నాయకులు అందజేశారు.

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేసిన సిపిఐ నాయకులు, కార్యకర్తలు,రైతు సంఘం నాయకులు తదితరులు

రుద్రారంలో వ్యక్తి దారుణ హత్య

కొడంగల్,జూన్ 19ప్రభాతవార్త

వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామంలో సోమవారం రాత్రి వ్యక్తి ధారుణ హత్యకు గురైన సంఘటన చోటుచేసుకుంది.ఘటనకు సంభందించి గ్రామస్థుల కథనం మేరకు గ్రామానికి చెందిన దేవిగారి నాగరాజు(38)కు దాయాదులతో భూ తగాదాలు కొనసాగుతున్నాయి.ఈ క్రమంలో సోమవారం రాత్రి గ్రామ శివారులోని పోలం సమీపంలో దాయాదుల దాడిలో నాగరాజు అక్కడికక్కడే మృతి చెందాడు.హత్యకు సంభందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.హత్య విషయం తెలుసుకున్న సీఐ శంకర్,ఎస్సై రవిగౌడ్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

శామీర్‌పేట పెద్ద చెరువులో యువకుడు గల్లంతు..?

-స్నేహితులతో కలిసి స్నానం చేయటానికి వెళ్లిన వైనం

-ఒడిస్సా నుంచి బతుకుదెరువుకు వచ్చిన పరిస్థితి

శామీర్‌పేట, జూన్ 19, ప్రభాతవార్త

శామీర్‌పేట పెద్ద చెరువులో స్నానం చేయటానికి వెళ్లిన వారిలో ఓ యువకుడు గల్లంతు అయ్యారు. సోమవారం మధ్యాహ్నం ఆయనతో పాటు మరి కొందరు చెరువుకు స్నానం కోసం వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం ఓడిస్సా రాష్ట్రం నుంచి బ్రతుకు దెరువు కోసం మేస్త్రి పనులు చేసుకోవటానికి శామీర్‌పేటకు వచ్చి పెద్దమ్మ కాలనీలో 5మంది ఒకే నివాసంలో ఉంటున్నారు. అయితే సోమవారం మధ్యాహ్నం 12గంటల సమయంలో బినయ్ కర్ణి, అస్పెనాస్, హాస్ట్రియల్‌కర్ణి, జుబినాష్‌లు చెరువులో స్నానం చేస్తున్నారని అన్నారు. అయితే జునేశ్‌కర్ణి స్నానం చేయటానికి అవతలి వైపునకు వెళ్లారని అన్నారు. అతని కాలు జారీ చెరువులో పడిపోయినట్లు తెలిపారు. అందులో ఈ ఒక్కనికి ఈతరాదని అన్నారు. అతని స్నేహితులు జునేశ్‌కర్ణి కోసం చెరువులో చుట్టు పక్కల వెతికినా కనిపించలేదన్నారు. ఆ వెంటనే శామీర్‌పేట పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకుని గాలించినా ఆ చూకి సాయంత్రం నుంచి రాత్రి వరకు కూడ లభించలేదన్నారు. ఇక చెరువులో పడి గల్లంతు అయినట్లుగా వారు వివరించారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధి శూన్యం... ప్రచారం ఘనం

- మున్సిపల్ తీరు పై మండిపడిన టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్

- సమస్యల వలయంలో షాద్‌నగర్ ఉంటే... దశాబ్ది ఉత్సవాలు ఘనంగా చేస్తారు

- రూ.33.50 లక్షల ప్రజాదనంతో దశాబ్ది ఉత్సవాలు చేయడం అవసరమా...?

- గాంధీనగర్ సమస్య తీర్చకుంటే మున్సిపల్‌ను ముట్టడిస్తాం

మురుగు సమస్యను మీడియాకు వివరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

షాద్‌నగర్, జూన్ 19, (ప్రభాతవార్త) : షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో ఏ వార్డును చూసిన, ఏ కాలనీని చూసిన సమస్యల వలయంలో చిక్కుకొని ఉన్నాయి కానీ మున్సిపల్ అధికారులు సమస్యలను పట్టించుకోకుండా దశాబ్ది ఉత్సవాల పేరుతో మాత్రం ప్రచారం ఘనంగా నిర్వహిస్తారని టీపీసీసీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాబర్ ఖాన్ షాద్‌నగర్ మున్సిపల్ తీరుపై మండిపడ్డారు. సోమవారం షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ కాలనీలో గత 10 రోజులుగా డ్రైనేజీ పనులు సగంలో వదిలేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న తీరును బాబర్‌ఖాన్, మరో సీనియర్ నాయకుడు రఘుతో కలిసి మీడియాకు దృష్టికి తీసుకువచ్చారు. ఈ నెల 9వ తేదిన కురిసిన వర్షాలకు జాతీయ రహదారి సమీపంలోని గాంధీనగర్ కాలనీలోకి వెళ్లే ప్రధాన రహదారిలో మురుగు నీ

రోడ్డు వెడల్పు పనులను ప్రారంభించాలని వినతి

కీసర, జూన్19, ప్రభాతవార్తః

నాగారం మున్సిపాలిటీలో నాగారం నుండి ఘట్‌కేసర్ వరకు, రాంపల్లి నుండి చర్లపల్లి వరకు రోడ్డు వెడల్పు పనులను వెంటనే ప్రారంభించాలని నాగారం మాజీ వార్డు సభ్యులు చిన్నంరాజు సాయినాథ్‌గౌడ్ సోమవారం కమీషనర్ వాణిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల సమయంలో అధికంగా ట్రాఫిక్ జామ్ అయి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు చిన్నగా ఉండటంతో ప్రమాదాలు జరిగి చాలామంది ప్రాణాలు వదిలేసారన్నారు. వెంటనే రోడ్డు వెడల్పు పనులను ప్రారంభించాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

యాద్గార్‌పల్లిలో ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్ పుట్ట రాజు ముదిరాజు

కీసర, జూన్19, ప్రభాతవార్తః

ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పుట్ట రాజు ముదిరాజు అన్నారు. సోమవారం యాద్గార్‌పల్లి గ్రామంలో నాగార్జుననగర్ కాలనీలోని సన్‌సిడ్ హస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నిరుపేద ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. దాదాపు శిబిరంలో 200 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చారన్నారు. బిపి, షుగర్, థైరాయిడ్, పక్షవాతం, మోకాళ్ల నొప్పులు ఇతర సమస్యలకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చారన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను గ్రామంలో మళ్లి నిర్వహించి నిరుపేదలకు ఉచిత వైద్య చేయాలని కోరారు. వైద్య శిబిరం నిర్వహించినందుకు సన్‌సిడ్‌హస్పిటల్ డాక్టర్‌లను సర్పంచ్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తర్రె మల్లేష్, డాక్టర్లు అన్వేష్, భాను, పిఆర్‌ఓ రవి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హరితహారంతో పచ్చదనం

మేడ్చల్, జూన్ 19. ప్రభాతవార్త ః సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం పథకంతో పచ్చదనం పెంపొందిందని మేడ్చల్ ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మేడ్చల్ మండలంలోని పూడూర్, రాజబొల్లారం గ్రామాల్లో నిర్వహించిన హరితోత్సవం కార్యక్రమంలో ఎంపిపి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోనె ఏ రాష్ట్రంలో లేని విదంగా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారధ్యంలో చేపట్టిన హరితహారం కార్యక్రమంలో కోట్లాది మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. మేడ్చల్ మండలంలోని ఏ గ్రామంలో చూసిన పచ్చదనం ఉట్టిపడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పూడూర్ సర్పంచ్ బాబు యాదవ్, వార్డు సభ్యులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధనలక్ష్మీ ఫర్టిలేజర్ దుకాణ యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలి

-మా కడుపుకోతకు కారణమైన దుకాణాన్ని వెంటనే మూసి వేయాలి

-పురుగుల మందు తాగి బాలుడు మృతి

కీసర, జూన్19, ప్రభాతవార్తః

మండల కేంద్రమైన కీసరలో నిబంధనలకు విరుద్ధంగా ఓ ఫర్టిలేజర్ దుకాణ యజమాని మైనర్ బాలునికి పురుగుల మందు అమ్మడంతో తెలియని కారణంగా మనస్తాపంలో ఉన్న బాలుడు దండుగుల సరిత, సుధాకర్ దంపతుల కొడుకు రాహుల్ (16) బొమ్మలరామారం మండలం పర్వతపురం దగ్గర మైసమ్మ ఆలయం పురుగుల మందు త్రాగాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు నగరలంలోని శ్రీకర హస్పిటల్‌కి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. బాలునికి చికిత్స చేస్తుండగానే మృతి చెందాడు. దీనికి కారణమైన ధనలక్ష్మీ ఫర్టిలేజర్ దుకాణ యజమాని భూపాల్‌రెడ్డి మైనర్ బాలునికి నిబంధనలకు విరుద్ధంగా పురుగుల మందులు అమ్మడంతో ఈ దుశ్చర్యకు బాలుడు పాల్పడ్డారని, దీనికి కారణమైన ధనలక్ష్మీ ఫర్టిలేజర్ దుకాణం ముందు ఆందోళనకు దిగారు. పరిస్థితులు ఆందోళనకరంగా మారడంతో ఆ తల్లిదండ్రుల ఆవేదనను చూసి కీసర గ్రామస్తులు ఆక్కడికి చేరుకుని నినాదాలు చేశారు. మండల వ్యవసాయ అధికారులు, కీసర పోలీసులు అతనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి

పెద్దేముల్, జూన్ 19, ప్రభాతవార్త: ఆటో బోల్తా పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన పెద్దే ముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ విద్యా చరణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామానికి చెందిన బుడ్డ శ్రీని వాస్ ప్రతి రోజు ఆటో నడుపుకుంటు కుటుంబ సభ్యులతో జీవనం కొన సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఎప్పటి మాదిరిగానే ఆదివారం ఇంటి నుంచి ఆటో తీసు కొని పోయి ఇంటికి తిరిగి రాలేదు. సోమవారం ఉదయం 7.00 గంటల ప్రాంతంలో కందనెల్లి గ్రామ శివారులోని అంతిరెడ్డి కుంటలో ఆటోతో సహ నీటిలో పడి శ్రీనివాస్ చనిపోయాడని గ్రామస్థుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్ళి చూడగా నీటిలో ఆటో మృతునిపై పడి చనిపోయినాడని గుర్తించారు. మృతుని తల్లి బుడ్డ లక్ష్మి పిర్యాదు మేరకు పోలీసు లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇంటి నుండి వెళ్లిన వ్యక్తి మృతి

కొడంగల్, జూన్19, ప్రభాతవార్త ః కొడంగల్ మండలం చిట్లపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఇంటి నుండి కనబడకుండా పోయిన వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుందని ఎస్ఐ రవిగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చిట్లపల్లి గ్రామానికి చెందిన సురేష్ తండ్రి రాములు వయస్సు 55సంవత్సరాలు గల వ్యక్తి గత వారంరోజుల క్రితం ఇంటి నుండి వెళ్ళి కనబడకుండా పోవడం జరిగిందని, అట్టి వ్యక్తిని చిట్లపల్లి గ్రామం సమీపంలో వెతుకుతుండగా సాయంత్రం సమయంలో వాగు సమీపంలో చనిపోయి పడిఉండడం చూసిన గ్రామస్తులు చూసి పోలీస్‌లకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామా విఆర్ఏ ఫిర్యాదుతో కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రవిగౌడ్ తెలిపారు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారని, తన భార్య, మామ చనిపోవడంతో మద్యానికి బనిసై ఆనారోగ్యంతో మృతి చెందడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

భాగస్వామ్యంతో మంచి అనుభవాలను అందించనుంది

శామిర్‌పేట జూన్19, ప్రభాతవార్త : అతిపెద్ద షార్ట్ వీడియో ప్లాట్‌ఫామ్ అయిన మోజో డాల్బీ విజన్ హెచ్‌డిఆర్‌ని తన కమ్యూనిటీలోకి తీసుకురావడానికి లీనమయ్యే వినోద అనుభవాలలో అగ్రగామి అయిన డాల్బీ లేబొరేటరీస్‌తో కలిసి పనిచేస్తున్నట్లు ప్రకటించింది. డాల్బీ విజన్ ఇమేజ్ క్వాలిటీని అమలు చేసిన మొదటి భారతీయ ప్లాట్‌పారమ్ కూడా మోజో డాల్బీ విజయ్ కంటెంట్ సృష్టికర్తలు మరియు రోజువారి వినియోగదారులకు మిరుమిట్లు గొలిపే రంగులు పదునైన కాంట్రాస్ట్ మరియు మరిన్ని వివరాలతో వీడియోలను సృష్టించడానికి మరియు భాగస్వామ్యం చేయడానికి శక్తినిస్తుందని వెల్లడించింది.

నాగారం మున్సిపాలిటీలో హరితోత్సవంలో భాగంగా మొక్కలు నాటుతున్న చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

దమ్మాయిగూడ మున్సిపాలిటీలో హరితోత్సవంలో భాగంగా మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

హరితహారంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

కీసరలో...

కీసర, జూన్19, ప్రభాతవార్తః హరితహరంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరే విదిగా నిర్వర్తించాలని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో హరితోత్సవంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని కేఎస్ఆర్ టౌన్‌షిప్, గౌరిప్రియ కాలనీలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి అలాగే వదిలేయకుండా వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ స్వామి, వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, మేనేజర్ వెంకటేష్, కౌన్సిలర్లు గురువెల్లి వెంకటరమణ, రామారం శ్రీహరిగౌడ్, బిఆర్ఎస్ నాయకులు కొత్త భాస్కర్‌గౌడ్, సంపనబోలు హరిగౌడ్, మహమ్మద్ ఖజామియా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాగారం మున్సిపాలిటీలో..

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవం సందర్భంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వివిద కాలనీలలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మొక్కలు నాటారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి శిల్పనగర్ కాలనీలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ హరితహారంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరే విదిగా నిర్వర్తించాలన్నారు. హరితహరంపై ప్రత్యేక దృష్టి సారించి భావితరాలకు మంచి ఆహ్లాదకరమైన మంచి వాతావరణం, గాలి అందించాలనే సదుద్దేశంతో చేపట్టారని అన్నారు. దూరదృష్టి వల్ల వల్ల పట్టణ ప్రాంతాల్లో సైతం పచ్చని అందమైన ఆహ్లాదకరమైన వాతావరణం కనబడుతుందని అన్నారు. మున్సిపల్‌లో ఇప్పటివరకు హరితహరం కార్యక్రమంలో భాగంగా 5 నర్సరీలలో మొక్కలు పెంచడం జరగుతుందన్నారు. 20 పట్టణ ప్రగతి వనాలు పెంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వాణిరెడ్డి, వైస్ చైర్మన్ బందారి మల్లేష్‌యాదవ్, గూడూరు సబిత ఆంజనేయులుగౌడ్, అన్నంరాజు లావణ్య శ్రీనివాస్, ఎలిజాల నాగేష్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి, ఎన్విరాల్ మెంటల్ ఇంజనీర్ పాల్గొన్నారు.

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో

మేడ్చల్, జూన్ 19. ప్రభాతవార్త ః గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో హరిత్సోవ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధి 10వ వార్డులో మొక్కలు నాటారు. అనంతరం హరితహారం సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, కమిషనర్ రాములు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

శ్రీరంగవరం గ్రామంలో ..

హరితహారం కార్యక్రమంలో పెద్ద మొత్తంలో మొక్కలు నాటి పచ్చని రాష్ట్రంగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మేడ్చల్ జడ్పిటిసి శైలజా విజయనందరెడ్డి అన్నారు. తెలంగాణ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో హరితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయనందరెడ్డి, జడ్పిటిసితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఇంటింటికి 5 మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ద్వారా పచ్చదనం పెంపొంది హరిత తెలంగాణగా మారిందని అన్నారు. ఊరూరా మొక్కలను పెంచుతూ మొక్కలు నాటడం సహసోపేతమైన కార్యక్రమమన్నారు. ప్రజలు కూడ సహకరించి మొక్కలను నాటి పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రకాష్, ఉప సర్పంచ్ నర్సింహ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో..

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 19, ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పెంచాలని చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ 5 వ వార్డులో హరితోత్సవం కర్యాక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాతనే కోట్ల సంఖ్యలో మొక్కలు నాటి హరిత తెలంగాణగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ ఎ. సురేశ్, కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, మెట్టు బాల్ రెడ్డి, బి. హరిప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధి 10 వ వార్డులో మొక్కలు నాటుతున్న చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి

అన్నోజిగూడలో హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి నీళ్లు పోసిన చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది : ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

పూడూరు, జూన్ 19, ప్రభాతవార్త :

ప్రజా సంక్షేమమే లక్షంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. పల్లెప్రగతి కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు సోమవారం పూడూరు మండలం పరిధిలోని సోమన్‌గుర్తి, దేవనోని గూడ, కెరవెళ్లి, సిరిగాయపల్లి, రాకంచెర్ల, మేడికొండ, చీలాపూర్, పూడూరు, గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, బిఆర్ఎస్ పార్టీజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9ఏళ్లకుముందు తరువాత జరిగిన అభివృద్ధి పనుల గురించి బేరీజువేసుకోవాలన్నారు. గతంలో వేసవివస్తే నీటి సమస్యతో మహిళలు ఖాళీబిందెల ప్రదర్శన చేసేవారని, ప్రస్తుతం మిషన్‌భగీరథ ద్వారా ఇంటింటికి నల్లానీరు పుష్కలంగా వస్తోందని వివరించారు. రైతులకు 24 గంటల కరెంట్‌తోపాటు రైతుబంధు, రైతుభీమా పథకాలను అందించిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతి గ్రామానికి తారు రోడ్లు, అంతర్గత సిసి రోడ్లను మంజూరి చేశామన్నారు. గతంలో వృద్ధులకు ఇస్తున్న 2వందల పించన్‌ను 2వేలు, వికలాంగులకు 4వేలు అందజేస్తున్నట్లు వివరించారు. గర్భిణీలకు అమ్మఒడి కెసిఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్‌లు అందజేస్తున్నట్లు, దళితబంధు, బిసి కుల వృత్తులకు రూ. లక్షా ఆర్థికసాయం అందించడం జరుగుతుందని వివరించారు. మంచన్‌పల్లి గ్రామానికి చెందిన గొర్రెల పెంపకం దారుల సంఘానికి 12 యూనిట్లు లబ్దిదారులకు 236 గొర్రెలను పంపిణి చేశారు. దేవనోనిగూడాకు చెందిన 55మంది యాదవసంఘం సభ్యులకు త్వరలో గొర్రెలను ఇవ్వనున్నట్లు తెలిపారు. దేవనోనిగూడ గ్రామంలో కాంగ్రెస్‌పార్టీకి చెందిన వార్డు సభ్యులు నర్సింలు, విశ్వనాథం అద్వర్యంలో 15మంది కాంగ్రెస్‌పార్టీకిచెందిన నాయకులు బిఆర్ఎస్‌పార్టీలో చేరగా ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మల్లేశం, జడ్పీటిసి మేఘమాలగుప్తా, సర్పంచులు సంధ్యాభాస్కర్‌రెడ్డి, ఉదాన్‌రావు బుచ్చన్న యాదవ్, కళమ్మ, కవిత వెంకటదాసు, కమ్లీబాయి పెంటయ్య, అనంతరెడ్డి, రాములు, నవ్యానర్సింహ్మారెడ్డి, ఆంజనేయులు, రాజవర్ధన్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితీ కన్వీనర్ రాజేందర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ అజారుద్దీన్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నర్సింహ్మారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షుడు మహిపాల్‌రెడ్డి, నాయకులు లక్కం సత్యనారాయణ, శ్రీనివాస్‌గుప్తా, ప్రభాకర్‌గుప్తా, రయీస్ ఖాన్, హరీశ్వర్‌రెడ్డి, మాణిక్యంగౌడ్, వినయ్‌రెడ్డి, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పూడూరు మండలం మంచన్‌పల్లి గ్రామానికి చెందిన లబ్దిదారులకు గొర్రెలను పంపిణీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, ఎంపిపి మల్లేశం, జడ్పీటిసి మేఘమాలగుప్తా, సర్పంచ్ ఆంజనేయులు తదితరులు

క్రికెట్ పోటీలలో విన్నర్‌గా ఉప్పరిపల్లి

-రన్నర్‌గా సింగాయిపల్లి టీమ్

-క్రికెట్ పోటీల విజేతలకు కప్‌లను అందజేసిన మహేందర్‌రెడ్డి

-పాల్గొన్న తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు

శామీర్‌పేట, జూన్ 19, ప్రభాతవార్త

తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని 16వార్డుల టీమ్‌లకు జరిగిన క్రికెట్ పోటీల్లో ఉప్పర్‌పల్లి (2వ వార్డు)టీమ్ విన్నర్‌గా, సింగాయిపల్లి (8వ వార్డు) టీమ్ రన్నర్‌గా నిలిచి కప్‌లను అందుకున్నారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని హకీంపేట్, సింగాయిపల్లిలోని తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మంత్రి మల్లారెడ్డి సూచనల మేరకు క్రికెట్ గ్రౌండ్‌లో 16వార్డుల టీమ్‌లకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన వారికి మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావులు అందజేశారు. విన్నర్, రన్నర్‌గా నిలిచిన ఆ టీమ్‌ల కౌన్సిలర్లు పి.పాండును, కె.సురేశ్‌లను, క్రికెట్ పోటీల్లో పాల్గొన్న ఆ టీమ్‌ల యువకులను వారు అభినందించారు. ఈ పోటీలు ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు జరిగాయి. క్రికెట్ పోటీల ముగింపు తరువాత ఫైనల్‌లో రాణించిన విన్నర్ ఉప్పరిపల్లి 2వ వార్డుటీమ్‌కు కప్‌ను, అదే విధంగ రన్నర్‌గా రాణించిన సింగాయిపల్లి 8వ వార్డు టీమ్‌లకు కప్‌లను వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్ రావు, వైస్‌చైర్మన్ పి.వాణివీరారెడ్డి, కౌన్సిలర్లు కె.సురేశ్, పి.పాండు, టి.హరిబాబు, పి.నర్సింగ్‌రావుగౌడ్, కె.నర్సింగ్‌రావు, బి.రాజుయాదవ్, ఆర్.పూజభరత్‌సింగ్, ఎస్.రజినివేణుగోపాల్‌రెడ్డి, ఇ.ఉమశ్రీనివాస్, బి.యాదమ్మ నర్సింగ్, కె.ఉమఅంజనేయులు, కమిషనర్ జైతురామ్‌నాయక్, మాజీ ఎంపిపిలు బి.చంద్రశేఖర్‌యాదవ్, నాలిక యాదగిరి, బిఎస్ఆర్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, పలువురు అధికారులు, సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తూంకుంట మున్సిపాల్టీ క్రికెట్ పోటీల్లో విన్నర్‌గ నిలిచిన ఉప్పర్‌పల్లి (2వవార్డు) టీమ్‌కు కప్‌ను అందజేసిన మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, తదితరులు

ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని కౌన్సిలర్ ఆవేదన

-అధికారుల తీరుపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తా

పోచారం మున్సిపల్ 3 వ వార్డులో పేరుకుపోయిన చెత్తను చూపిస్తున్న కౌన్సిలర్ రాజశేఖర్

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 19, ప్రభాతవార్త:

పోచారం మున్సిపల్ 3 వ వార్డులో అభివృద్ధి కుంటుపడిందని బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ చింతల రాజశేఖర్ అన్నారు. తన స్వంత వార్డులో అభివృద్ధి పనులు జరుగడం లేదని పోచారం మున్సిపాల్టి అభివృద్ధి చేసినట్లు చెబుతున్నది వాస్తవం కాదని స్థానిక కౌన్సిలర్ చింతల రాజశేఖర్ సోమవారం విలేకరుల సమావేశం పెట్టి వెల్లడించారు. తన వార్డులో అధికారులు సక్రమంగా పనులు చేయడం లేదని అన్నారు. కనీసం చెత్తను తొలగించేవారు లేరని డ్రైనేజీ సమస్యను పరిష్కరించేవారు లేరని అన్నారు. మున్సిపల్ అధికారులు తన వార్డును పట్టించుకోవడం లేదని అధికారుల తీరుపై మండిపడ్డారు. తాను అధికార పార్టీలో ఉండి ప్రజలకు కనీస వసతులు కల్పించలేకపోతున్నట్లు తెలిపారు. ప్రజలకు కావాల్సిన తాగునీటి సరఫరా, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, రోడ్ల మరమ్మత్తు వంటి కనీస పనులు చేపట్టలేకపోతున్నట్లు వాపోయారు. పలుమార్లు మున్సిపల్ సర్వసమావేశాల్లో సమస్యలను లేవనెత్తిన అధికారులు, చైర్మన్ పట్టించుకోవడం లేదని అన్నారు. తన వార్డుకు కేటాయించిన 9 మంది ఏమాత్రం సరిపోవడం లేదని అన్నారు. మున్సిపల్‌లోని ప్రధాన రోడ్లు చూపించి అవార్డులు పొందడం కాదని పేద ప్రజలు నివసించే కాలనీల్లో రోడ్ల పరిస్థితిని చూడాలని అన్నారు. ఇకనైనా అధికారులు తమ తీరు మార్చుకోకుంటే తన వార్డు ప్రజలకు న్యాయపోరాటం చేస్తానని అన్నారు. అధికారుల నిర్లక్ష్యంపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లుతానని కౌన్సిలర్ రాజశేఖర్ అన్నారు.

నేడు చౌదరిగూడకు మంత్రి మల్లారెడ్డి రాక

-విద్యాదినోత్సవంలో రీడింగ్‌రూమ్ సిద్ధం

ఘట్‌కేసర్, జూన్ 19, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో మంగళవారం రీడింగ్‌రూమ్ ప్రారంభించడానికి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి విచ్చేస్తున్నారని ఎంపిడిఓ వై.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన రీడింగ్‌రూమ్‌ను ఉదయం 10 గంటలకు మంత్రి ప్రారంభించి చదువుకునే వారి కోసం అందుబాటులోకి తెస్తారని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం నిర్వహించే విద్యాదినోత్సవంలో మంత్రి పాల్గొంటారని, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని ఆమె కోరారు.

జీవకోటి మనుగడకు చెట్లే కీలకం

షాబాద్, జూన్ 19, ప్రభాతవార్త :

జీవకోటికి మనుగడకు చెట్లే కీలకమని ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి తెలిపారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో మొక ్కలు నాటారు. షాబాద్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఇన్స్పెక్టర్ గురువయ్యగౌడ్ తన సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈసందర ్భంగా ఆమె మాట్లాడుతూ.....సకల జీవకోటికి చెట్లు ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. పచ్చని చెట్లతో స్వచ ్ఛమైన ఆక్సిజన్ లభిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డక రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ సూచనల మేరకు దశాబ్ది ఉత్సవాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, ఎంపీవో హన్మంత్‌రెడ్డి, ఏపీవో వీరాసింగ్, గ్రామ సర్పంచ్ బండ స్వర ్ణలతసతీష్‌యాదవ్, టెక్నికల్ అసిస్టెంట్ పవన్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

బైక్ అదుపుతప్పి ప్రమాదం

-బిటెక్ విద్యార్థి మృతి

ఘట్‌కేసర్, జూన్ 19, ప్రభాతవార్త: బైక్ అదుపుతప్పి కింద పడగా తీవ్ర గాయాలై ఓ బిటెక్ విద్యార్థి మృతిచెందిన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ సీఐ మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అవుషాపూర్ విబిఐటీ కళాశాలలో బిటెక్ చదువుతున్న విద్యార్థి సిహెచ్.విష్ణుష్ (22) బైక్‌పై వస్తుండగా ప్రమాదం జరిగి మృతిచెందాడని తెలిపారు. మృతుడు విష్ణుష్‌తో పాటు అతని స్నేహితులు హర్షిత్, శశాంక్, సాయిరాంలు శనివారం రాత్రి ఎదులాబాద్ చెరువు వద్ద పార్టీ జరుపుకున్నారని అనంతరం విష్ణుష్ తన కేటీఎం బైక్ (టిఎస్05 ఎఫ్‌జె-8783)పై పోచారం సంస్కృతి టౌన్‌షిప్‌కు వస్తుండగా ఘట్‌కేసర్ ఓఆర్ఆర్ వంతెన వద్ద ఉన్న హెచ్ఎండిఏ నర్సరీ వద్ద బైక్ అదుపుతప్పి కింద పడిపోయాడని తెలిపారు. దీంతో అతనికి చేతులు, కడుపుకు రక్తగాయాలు కాగా అతని స్నేహితులు వెంటనే నారపల్లిలోని వజ్ర ఆసుపత్రికి తరలించగా చికిత్స అందించి ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించారు. మెరుగైన చ

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి

తలకొండపల్లి జూన్19,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామానికి చెందిన నితిన్‌కు మంజూరైన 30వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కాసిరెడ్డి నారాయణ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్రంలోని ఎంతోమంది పేదవారికి సిఎం సహాయనిధి ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యమంత్రి చొరవతో గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్రంలోని ఎంతో మంది పేద ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం జరిగిన ఖర్చులను రీలీఫ్ ఫండ్ ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు.ఆపద సమయంలో సిఎం సహాయనిధి చెక్కు వారికి ఆపద్భాంధవుడులాగా నిలుస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు,తదితరులు ఉన్నారు.

ఈదులపల్లిలో శివాలయం జలదిగ్భంధం

-వర్షాల కోసం శివునికి పూజలు చేసిన గ్రామస్థులు



ఈదుల పల్లీ గ్రామంలోని శివాలయంలో పూజలు చేస్తున్న గ్రామస్థులు

నందిగామ జూన్19,ప్రభాతవార్త :

నందిగామ మండలం ఈదుల పల్లీ గ్రామంలో సోమవారం శివాలయ ధర్మకర్త పట్వార శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో శివాలయా న్ని జలదిగ్భంధం చేశారు.వర్షాలు సంవృద్ధిగా కురువాలని శివునికి జలాభిషేకం చేసి పూజలు చేశారు.సోమవారం ఉదయం నుండి మంగళవారం ఉదయం వరకు లింగాన్ని పూర్తిగా జలదిగ్భందంలో ఉంచనున్నట్లు ఆలయ పూజారి విజయ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీహరి,గ్రామస్థులు,నరసింహులు, శంకరయ్య, లింగం,ఇస్తారి,శేఖర్,శివ,తదితరులు పాల్గొన్నారు.

భానుప్రియ ఆత్మకు శాంతి చేకూరాలని క్యాండిల్ ర్యాలీ

నందిగామ జూన్19,ప్రభాతవార్త :

నరహాంతకుడు దివాకర్ సాహు చేతిలో బలైన చిన్నారి భానుప్రియా ప్రవిత్ర ఆత్మకు శాంతి చేకూ రాలని ఆదివారం రాత్రి గ్రామ యువకులు క్యాండిల్ ర్యాలీ ప్రదర్శించారు.అభం శుభం తెలియని చిన్నారి భాను ప్రియను పాశవికంగా గొంతు కోసి చంపిన మానవ మృగం దివాకర్‌ను బహి రంగంగా ఉరీ తీయాలని డిమాండ్ చేశారు.భాను ప్రియా అమర్ రహే,దివాకర్‌ను ఉరితీయాలంటూ నినాదాలు చేశారు.నందిగామ పురవీధుల మీదుగా మహాత్మగాంధీ విగ్రహం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మృతురాలు భాను ప్రియ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఇలాంటి ఘటనలు పునారావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్ ,సర్కిల్ ఇన్స్పెక్టర్ రామయ్య,నాయకులు కోర్న నర్సింహ్మా,జాంగారి రాములు,కోర్న గోపాల్,మాధవపురం కృష్ణ,నర్సింహ్మా,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల చదువుకు ఉప్పల ట్రస్ట్ చేయూత

తలకొండపల్లి జూన్19,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల పరిధిలోని మాదయపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు గత కొన్ని రోజుల క్రితం మరణించడంతో భార్య ,పిల్లలు ఆర్థిక ఇబ్బందులతో సతమవుతున్నారు.ఈ విషయాన్ని ఎంపిటిసి సభ్యుడు మల్లికేడి అంబాజీ,ఉప సర్పంచ్‌న అజీజ్ ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మాధవి కూతుళ్లు బుసమోని శ్రీవర్ధని,భూషమోని కావ్యల చదువుకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చదివిపిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పిల్లల చదువుకు సహకరించిన జడ్పిటిసికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్, ఎంపిటిసి అంబాజీ,వెల్జాల్ ఉప సర్పంచ్ అజీజ్ నాయకులు ఆంజనేయులు గౌడ్,చర్ల కృష్ణా రెడ్డి,శృతిలయ అకాడమీ చైర్మన్ చిత్తరంజన్ దాస్ విజేస్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు మల్లేష్ విరాళం

తలకొండపల్లి జూన్19,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్‌పల్లి పాఠశాలకు తెలంగాణ దబాబ్ధి ఉత్సవాలలో భాగంగా 10వేల రూపాయలను విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మార్చ పర్వతాలు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయులు రమేష్‌రెడ్డి,శోభారాణి,సంతోష్ ,పాల్గొన్నారు.

బీసిలందరికి రుణాలు ఇవ్వాలి

జిల్లెడు చౌదరిగూడ, జూన్ 19,(ప్రభాతవార్త): తెలంగాణ ప్రభుత్వం బీసి కులాలకు చెందినవారందరికి లక్ష రుణాలు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ బీసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల బీసి సెల్ కమిటీ ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం బీసి కులాలకు లక్షా రుపాయల రుణం అని ప్రకటించి కేవలం 15బీసి కులాల వారికి మాత్రమె రుణాల అందించే విదంగ చూస్తున్నారని అన్నారు. బీసి కులాలకు చెందిన ప్రతి ఒక్కరికి లక్షా రూపాయల రుణం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ బీసి సెల్ మండల అధ్యక్షుడిగా వడ్డె వెంకట్‌రాములు, ఉపాధ్యక్షులుగా నీలయ్య, నర్సింహులు, శివరాములు, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కార్యదర్శులుగా అంజయ్య, మల్లేష్, వెంకట్‌రాములు, కోశాధికారిగా లాలుమియాలతో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, అంజనేయులు, ఖలీల్, అన్వర్, శివకుమార్, నర్సింహులు తదితరులు పాలొన్నారు.

బీసి సెల్ మండల అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాములుకు నియామకపు పత్రాన్ని అందజేస్తున్న మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు

నందిగామలో మొక్కలు నాటి నీళ్లుపోస్తున్న జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ తదితరులు

వెంకటాపూర్ తండాలో మొక్కలు నాటుతున్న ఎంపిపి,సర్పంచ్,తదితరులు

ఇంద్రానగర్ పాఠశాలలో మొక్కలు నాటుతున్న అధికారులు

మొక్కలు నాటుతున్న ఎంపిపి కమ్లిమొత్యనాయక్, జడ్పీటిసి దశరథ్‌నాయక్, ప్రజాప్రతినిధులు

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితహారం దినోత్సం సందర్భంగా సోమవారం చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో మొక్కలు నాటుతున్న చేవెళ్ళ ఎసిపి ప్రభాకర్, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు హయుమ్, ప్రదీప్, తహసీల్దార్ శ్రీనివాస్, సర్పంచ్ బండారి శైలజ, ఎంపిటిసిలు సున్నపు వనంతం, గుండాల రాములు,ఆర్ఐ రాజేష్ తదితరులు (చేవెళ్ల - ప్రభాతవార్త)

విద్యార్థులతో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, తదితరులు.

తెలంగాణ హరితహారం దేశానికే ఆదర్శం

నందిగామ మండలంలో...

నందిగామ జూన్19,ప్రభాతవార్త : హరితహారం బంగారు తెలంగాణకు మణీహారమని ప్రతి ఒక్కరూ ప్రాణవాయువు నిచ్చే మొక్కలు నాటి సంరక్షించాలని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ పిలుపునిచ్చారు.రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా సోమవారం నందిగామ మండల కేంద్రంలో జరిగిన హారతహారం కార్యక్రమంలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ కోసం..జీవకోటి పశుపక్షాదుల మనుగడకు మొక్కలు ఎంతో దోహద పడతాయన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పంతోనే రాష్ట్రానికి హరితహారం మణీదీపామైందన్నారు.స్థానిక ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ సహకారంతో నందిగామలో హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటి నందనవనంగా తీర్చిదిద్దారన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లీఖార్జున్ రెడ్డి,వార్డుమెంబర్ శ్రీనివాస్ రెడ్డి,ఈశ్వర్,డైరెక్టర్ రాంబాబు,అడ్వకేట్ జి.శ్రీనివాస్ రెడ్డి,రాజీవ్ రెడ్డి,సోమ సూరి,గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి మండలంలో...

తలకొండపల్లి జూన్19,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ తండా గ్రామపంచాయతీలో ఎకరా 20 కుంటల స్థలంలో సర్పంచ్ జగ్నితో కలిసి ఎంఎపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ హారితహారం కార్యక్రమంలో చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చెట్లే మానవ మనుగడకు జీవనాధారం వర్షాలు కురవాలన్నా జీవరాశులు,బతకాలన్నా వాతావరణం సమతుల్యత జరగాలన్నా చెట్లే అందుకు మూలాధారం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు.అంతరించుకపోతున్న ఆడవులను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది పశుపక్ష్యాదులకు నిలువ నీడనిచ్చేవి చెట్టు,కాబట్టి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి ఆషీశ్ రెడ్డి,టిఏ శ్రీనివాస్,ఉప సర్పంచ్ లక్కీ,రాజ,మేట్ శ్రీను,గ్రామపంచాయతీ సిబ్బంది, ఇజిఎస్ రైతుకూలీలు,తదితరులు పాల్గొన్నారు.

జిల్లెడు చౌదరిగూడ మండలంలో

జిల్లెడు చౌదరిగూడ, జూన్ 19,(ప్రభాతవార్త): గ్రామాల్లో నాటిన ప్రతి మొక్కను బతికించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపిడిఓ మహేష్‌బాబు అన్నారు. తెలంగాణ ధశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా సోమవారం హారితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లెడు చౌదరిగూడ మండలంలోని అన్ని గ్రామాల్లో హారితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని ఇంద్రానగర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఎంపిడిఓ మహేష్ బాబుతో కలిసి తహసీల్దారు విజయ్‌కుమార్, ఎస్ఐ సక్రం, ఏపిఓ ప్రవలిక, టెక్నికల్ అసిస్టేంట్‌లు లక్ష్మారెడ్డి, దేవోజిలు మొక్కలు నాటారు. ప్రభుత్వం గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు విరివిగ మొక్కలు పెంచే కార్యక్రమాలు నిర్వహిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ విజయ్‌కుమార్‌పాల్, అక్రం, గ్రామస్తులు పాల్గొన్నారు.

కడ్తాల్ మండలంలో..

కడ్తాల్,జూన్ 19 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణకు హరితహారం కార్యక్రమంతో ఆకుపచ్చని విప్లవాన్ని ప్రారంభించిందని వాతావరణంలో సమతుల్యతను కాపాడడంలో తెలంగాణ రాష్ట్రం మొక్కలు నాటే యజ్ఞంతో దేశంలోనే ముందు వరుసలో ఉందని ఎంపిపి కమ్లిమొత్య నాయక్, జడ్పీటిసి దశరథ్‌నాయక్ అన్నారు. తెలంగాణకు ముందు గ్రామ పంచాయతీలలో నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, ఎవెన్యూ ప్లాంటేషన్, బండ్ ప్లాంటేషన్‌లాంటి వినూత్న కార్యక్రమాలు లేవని తెలంగాణ ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రతి గ్రామ పంచాయతీకి నర్సరీని ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం పదివేలకు తగ్గకుండా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నారని దీంతో వాతావరణ సమతుల్యత గతంలో కంటే ఎనిమిది శాతం పెరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కడ్తాల్ మండల పరిధిలోని మైసిగండి గ్రామ పంచాయతీలో హరితోత్సవం 2023 కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తులసిరామ్‌నాయక్, ప్రజా ప్రతినిధులతో, అధికారులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపిపి, జడ్పీటిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్, ఎంపిడిఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి సత్యం, ఎంపిటిసి సభ్యులు ప్రియరమేష్, మంజుల చంద్రమౌళి, నాయకులు జోహార్‌లాల్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఫరూఖ్‌నగర్ మండలంలో..

షాద్‌నగర్, జూన్ 19, (ప్రభాతవార్త) : మనం చెట్లు నాటడం వల్ల మన భవిష్యత్తు తరాలకు మంచి ఆరోగ్యం అందించే వారం అవుతామని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఫరూఖ్‌నగర్ మండలం కమ్మదనం గ్రామంలో సర్పంచి నర్సింహ్మా ఆధ్వర్యంలో హరితోత్సవా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంతరించిపోతున్న అడవులకు పునరుజ్జీవం పోయడం... ఫల, ఔషధ మొక్కలు పెంచి ఆరోగ్యవంతమైన తెలంగాణగా మార్చాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ హరిత హారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ సహకార సంఘం రాష్ట్ర చైర్మన్ రాజావరప్రసాద్, కమ్మదనం సర్పంచి నర్సింహ్మా, అధికారులు, ప్రజాప్రతినిధులు, కమ్మదనం గురుకుల విద్యార్థులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలలో దేశంలోనే తెలంగాణ అగ్రగామి

-రాష్ట్ర బివరేజేస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్

శామీర్‌పేట, జూన్ 19, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలోనూ, సంక్షేమ పథకాల అమలులోనూ దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని రాష్ట్ర బివరేజేషన్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్ పేర్కొన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగ హరితదినోత్సవం కార్యక్రమంలో చైర్మన్ గజ్జెల నాగేశ్ మొక్కలను నాటారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో ఉన్న మేడ్చల్ డిపో-1లిక్కర్ గోదాంల ప్రాంగణంలో హరితహారం మొక్కలను ఆయన విచ్చేసి నాటారు.ఈ డిపో ఛీఫ్ మేనేజర్ ఎం.కాశీనాథ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగ గజ్జెల నాగేశ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగ జరుపుకుంటున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగనే హరితదినోత్సవాన్ని జరుపుకుని మొక్కలు నాటుతున్నట్లు, ప్రజలు కూడ భాగస్వాములు అవుతున్నారన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలు నిరంతరం అందరు కూడ పాల్గొనాలని ఆయన సూచించారు. సిఎం కెసిఆర్ దళితబంధు, ఆసరాఫించన్లు, కల్యాణలక్ష్మి,షాదిముబారక్, డబుల్‌బెడ్‌రూమ్స్ పలు పథకాలను పేదలకు అందిస్తుందని గజ్జెల నాగేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ లిక్కర్ డిపో-1 ఛీఫ్ మేనేజర్ ఎం.కాశీనాథ్,ఎక్సైజ్ అధికారులు, డిపో అధికారులు, సిబ్బంది, హమాలీ వర్కర్స్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎల్లయ్య,పలువురు హమాలీలు, పాల్గొన్నారు.

దేవరయాంజాల్‌లోని మేడ్చల్-1 లిక్కర్ డిపో ప్రాంగణంలో హరితహారం మొక్కలు నాటిన రాష్ట్ర బివరేజేషన్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్,పాల్గొన్న డిపో ఛీఫ్ మేనేజర్ కాశీనాథ్,ఎక్సైజ్ అధికారులు,సిబ్బంది

పేద విద్యార్థి చదువుకు ఆర్థిక సహాయం

విద్యార్థి సాకేత్ చదువునకు ఆర్థిక సహాయం అందించిన మోర శంకరయ్య చారిటబుల్ ట్రస్టు నిర్వాహకుడు, ఎంపిటిసి మోర శ్రీనివాస్

మొయినాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:

మొయినాబాద్ మండలంలో గుండెపోటుతో అకాల మరణం చెందిన కావలి శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకునేందుకు రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎంపిటిసి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు మోర శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎంపిటిసి శ్రీనివాస్ మాట్లాడుతూ కావలి శ్రీనివాస్ మృతి చూసి తన మనస్సు చలించిపోయిందని అన్నారు. కావలి శ్రీనివాస్‌కు ఇద్దరు కుమారులు ఉండగా వారిలో సాకేత్ రెండో తరగతి చదువుతున్నాడు. ఎంపిటిసి శ్రీనివాస్ తన తండ్రి పేరుమీద నడుపుతున్న మోర శంకరయ్య చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. సాకేత్ చదువు రెండవ తరగతి నుంచి పదవ తరగతి పూర్తయ్యే వరకు చదువు కోసం ప్రతి ఏడాది పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తానని ఎంపిటిసి మోర శ్రీనివాస్ తెలిపారు. అన్ని దానాల కంటే విద్యాదానం గొప్పదని భావించి చదువుకు ఎటువంటి ఇబ్బంది రాకూడదని ట్రస్టు ద్వారా ఈ సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు.

చేవెళ్ల మున్సిపాలిటీ నిర్ణయాన్ని సమర్థిస్తున్నాం

చేవెళ్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి

-మున్సిపాలీటిని వ్యతిరేకిస్తే అభివృద్ధిని అడ్డుకున్నట్లే
-కాంగ్రెస్ నాయకులు మున్సిపాలిటీని అడ్డుకోవడం సరికాదు
-చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి

చేవెళ్ల, జూన్ 19, ప్రభాతవార్త

చేవెళ్ల గ్రామ పంచాయతీని చేవెళ్ల మున్సిపాలిటీగా త్వరలో మార్చుతున్న ప్రభుత్వం నిర్ణయంను సమర్థిస్తున్నామని, స్వార్థ రాజకీయ పార్టీల నాయకులు వ్యతిరేకిస్తున్నారని చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల ఎంపి రంజీత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్యలు చేవెళ్లను మున్సిపాలిటీగా మారబోతుందని ప్రకటన చేశారని, ప్రభుత్వ ప్రకటనను స్వాగతిస్తున్నామన్నారు. మున్సిపాలిటీలో విలీనం కానున్న గ్రామాలల్లో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు.అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతిపక్షపార్టీలు స్వాగతీంచాలని, కాని అడ్డుకోవడం సరైందికాదన్నారు. మున్సిపాలిటీకి కాంగ్రెస్ పార్టీ నాయకులే వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, మున్సిపాలిటిలో గెలుపు సాధ్యం కాదన్న కారణంతోనే కాంగ్రెస్ నాయకులు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారన్నారు.చేవెళ్లను మున్సిపాలిటీగా మార్చుతున్నామని ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తే మాత్రం సహించేదిలేదన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు క్రిష్ణాగౌడ్, బిజెపి నాయకులు శర్వలింగం, శ్రీనివాస్, సామక్రిష్ణారెడ్డి, బిజెవైఎం అసేంబ్లీ ఇంచార్జి శ్రీనివాస్‌రెడ్డి,ఓబిసి జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ యాదవ్, మండల అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ

సురయిపల్లిలో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

దౌల్తాబాద్, జూన్ 19ః ప్రభాతవార్త : మండల పరిధిలోని సురయిపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో పల్లె, పట్టణ రూపురేఖలు మారుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపసర్పంచ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్‌లో చేరిక

-అభివృద్ధిని చూసే బిఆర్ఎస్‌లోకి వలసలు: ఎమ్మెల్యే తండ్రి విఠల్‌రెడ్డి

పోటోరైటప్: విఠల్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

పెద్దేముల్, జూన్ 19,ప్రభాతవార్త: పెద్దేముల్ మండల కేంద్రానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తండ్రి విఠల్‌రెడ్డి సమక్షంలో సోమవారం బిఆర్ఎస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.పెద్దేముల్ మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీకి చెందిన పెద్దేముల్ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రాంరెడ్డి,అనంతకోటి, బి.వెంకటయ్య, సి.విఠల్, జె.రాము, అనంతరావు పంతులును ఎమ్మెల్యే తండ్రి విఠల్‌రెడ్డి వారికి బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విఠల్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కేసిఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పలువురు బిఆర్ఎస్‌పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని అన్నారు. ఇంకా చాల మంది నాయకులు బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని, మరి కొద్ది రోజుల్లో పార్టీలోకి భారీగా చేరికలు ఉంటాయని అన్నారు. ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి తాము బిఆర్ఎస్ పార్టీలో చేరామని అన్నారు. రోహిత్‌రెడ్డి నాయకత్వంలో తాము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని, వరోహిత్‌రెడ్డి గెలుపుకు శాయశక్తుల కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, ఎస్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్‌చైర్మెన్ జితేందర్‌రెడ్డి, నయ్యం, అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్ గుప్తాను విఠల్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు.

స్కూల్‌పై ఎబివిపి కార్యకర్తల దాడి

కడ్తాల్,జూన్ 19 ప్రభాతవార్త : కడ్తాల్ పట్టణ సమీపంలో ఉన్న ఫార్మ్యూన్ బటర్‌ప్లై సిటీ స్కూల్‌లోకి సోమవారం మధ్యాహ్నం ఎబివిపి కార్యకర్త లు కామ శ్రీకాంత్ శ్రీరామ్, లండన్ మల్లేష్, మాసరి సందీప్, విజయ్ కుమార్, మరి కొందరు కలిసి గుంపులుగా ఏర్పడి అక్రమంగా స్కూల్‌లో కి ప్రవేశించి ప్రిన్సిపాల్‌తో గొడవపడి మీరు పిల్లల వద్ద స్కూల్ ఫీజు ఎక్కువగా వసూలు చేస్తున్నారని స్కూల్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బూతు మాటలు తిడుతూ స్కూల్లో ఉన్న ఫర్నీచర్‌ని డ్యామేజ్ చేస్తుండగా గ్లాసులు పగిలి క్లాస్ రూమ్‌లో ఉన్న సామాన్లు, విద్యార్థులకు గాజు పెంకలు గుచ్చుకుని రక్తగాయాలు అయ్యాయి. స్కూల్ ప్రిన్సిపాల్ నాంపల్లి సంజీవ ఫిర్యాదు మేరకు ఎస్సై హరిశంకర్‌గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

మేడ్చల్ మున్సిపాలిటిలో హరితోత్సవం

మేడ్చల్, జూన్ 19. ప్రభాతవార్త ః

మేడ్చల్ మున్సిపాలిటిలో హరితోత్సవం కార్యక్రమాన్ని సోమవారం మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహరెడ్డి, కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కేఎల్ఆర్ వెంచర్, కిష్టాపూర్‌లో ఈ సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పాల్గొన్నారు.

భారీగా జనసమీకరణ.. అరకొరగా ఏర్పాట్లు

మహేశ్వరం జూన్19(ప్రభాతవార్త)

మహేశ్వరం నియోజకవర్గంలోని తుమ్మలూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మ్యాక్ వెంచర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన హరితహారోత్సవము మొక్కలు నాటే కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సిఎం సభ విజయవంత ంగా కొనసాగింది. ఈ సభ సోమవారం ఉదయం 9 గంటలకు ప్రారంభం కావల్సి ఉండగా జనసమీకరణలో భాగంగా ఉదయం మహేశ్వరం నియోజకర్గంలోని పలు మున్సిపాల్టీలు, కార్పోరేషన్లు, మండలాలు కందుకూర్, మహేశ్వరంలోని పలు ప్రాంతాలతోపాటు జిల్లా వ్యాప్తంగా ఇబ్రాహింపట్నం, కల్వకూర్తితోపాటు జిల్లాలోని ఆయా నియోజక వర్గాల నుంచి అంతగా జనసమీకరణ కాక పోవడంతో రాష్ట్ర మంత్రి స్థానిక శాసన సభ్యురాలు పి సబితా ఇంద్రారెడ్డి. జిల్లా కలెక్టర్ హరీష్ కూడా సభ ప్రాంగణంలో కొంత ఉత్కంటకు గురయ్యారు. కొన్ని గంటల తర్వాతా సభస్థలి జనసందోహంతో కనిపించడంతో మంత్రి, కలెక్టర్ కొంత ఉత్సహాంతో కన్పించారు. ఈ సభ సమయం అతితక్కువగా రెండు రోజులే ఉండడంతో జిల్లా యంత్రాంగము ఏర్పాట్లలో అక్కడక్కడ కొన్ని పొరపాట్లు చేయడంతో ఆయా ప్రాంతాల నుంచి సిఎం సభకు వచ్చిన ప్రజలు కొంత ఇబ్బంది పడవల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సభను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగానే నిర్వహించినందునా ముందుగా స్థానిక శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులు అంతగా పట్టించుకోలేదు చివరినిమిషంలో మాత్రం జనసమీకరణలో స్థానిక ప్రజాప్రతినిధులు ఏమ్మేల్యేలు. కొంతమంది మాత్రం అదివారం సాయంత్రం జనసమీకరణలో ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. అధికారికంగా ప్రభుత్వ కార్యక్రమం కావడంతో జిల్లా పరిధిలోని పలు శాఖల అధికారులు కూడా జనసమీకరణ చేశారు. డ్వాక్రసంఘాల మహిళలు, అంగన్‌వాడి టీచర్లు ఇలా ప్రభుత్వ శాఖలకు చెందిన వేలాది మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సిఎం కేసీఆర్ సభకు భారీగా జనసమీకరణ వస్తున్న విషయాన్ని ముందుగా పసిగట్టలేకపోయ్యరు. కాని మహిళలు బోజనాలకోసం ఏర్పాటు చేసిన షమీయానాల వద్ద నానా ఇబ్బందులు ఏదుర్కోన్నారు. బోజనాల వద్ద ఒక దశలో తొక్కిసలాటగా మారింది. బోజనాలు ఏర్పాట్లు ఎవ్వరికి అప్పగించారో కాని మహిళలు బోజనాల ప్రాంగణలో ఇక్కట్లుకు గురైయ్యారు. జనం ఎక్కువ బోజనాలు తక్కువ అన్నట్లుగా మారింది. వేలాది మంది అన్నం దొరకకా వెళ్లడం కనిపించింది. ఇక జనసమీకరణ చేసిన ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు మాత్రం కనిపించకపోవడంతో మహిళలు అక్రోశానికి గురైయ్యారు. భారీగా ఖర్చుపెడుతు భోజనాలు ఏర్పాట్లు చేస్తున్నప్పటికి ఆచరణలో మాత్రం వైపల్యంచెందుతున్నారనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. బోజనాల ఏర్పాట్లకు నియోజకవర్గాలు, మండలాలు, మున్సిపాల్టీల వారిగా షమీయానాలు ఏర్పాటు చేసి వారికి ముందుగానే ఆయా గ్రూపుల మహిళలకు సమాచారం ఇచ్చి ఉంటే ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక ముందైన అనుభవము కల్గిన వారికి ఈ భాధ్యతులు అప్పగిస్తే భాగుంటుందని పలువురు మహిళ సంఘాల లీడర్లు అభిప్రాయం వ్యక్తపరుస్తున్నారు.

అమ్మాయిలకు ఆపదవస్తే 100కు డయల్ చేయాలి

-చేవెళ్ల డివిజన్ షీ టీం ఎఎస్ఐ పద్మ సూచన

గుండాల పాఠశాలలో అవగాహన సదస్సులో మాట్లాడుతున్న చేవెళ్ల డివిజన్ షీ టీం ఎఎస్ఐ పద్మ

చేవెళ్ల, జూన్ 19, ప్రభాతవార్త

సమాజంలో అమ్మాయిలకు ఏదైన అపదవస్తే 100 నంబర్‌కు డయల్ చేయాలని చేవెళ్ల డివిజన్ షీ టీం ఎఎస్ఐ పద్మ సూచించారు. సోమవారం చేవెళ్ళ మండలం గుండాల జిల్లా పరషత్ హై స్కూల్‌లో విద్యార్థినులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల డివిజన్ షీ టీం ఎఎస్ఐ పద్మ మాట్లాడుతూ సమాజంలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, ఎల్లప్పుడు మహిళల భద్రతకు నిరంతరం అందుబాటులో ఉన్నామన్నారు. ఎక్కడైన విద్యార్థినులను ప్రేమ పేరుతో వేదింపులకు గురి చేస్తే బాలికలు సైబరాబాద్ షీటీం పోన్ నంబర్ 9490617444కు సమాచారం అందించాలన్నారు. పిర్యాదు చేసిన వివరాలను గోప్పంగా ఉంచుతామని, బాలికలు ధైర్యంగా ముందుకు వచ్చి తమకు జరిగిన అన్యాయంపై పిర్యాదు చేస్తే న్యాయం చేసేందుకు షీటీం ఉందన్నారు. మహిళల భద్రతకు సైబరాబాద్ పోలీసులు నిరంతరం పనిచేస్తున్నామన్నారు. మహిళల, బాలిలక భద్రతే లక్ష్యంగా పనిచేస్తున్న పోలీసులకు సహకరించాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో, పాఠశాలల్లో వెదింపుకు పాల్పడుతున్న వారిపై పిర్యాదును ధైర్యంగా చేయాలన్నారు. పిర్యాదు దారుల వివరాలను గోప్యంగా ఉంచి నిందితులపై కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు.

చీర్యాల పెద్ద చెరువును కబ్జా చేశారనడంలో నిజంకాదు

చీర్యాల గ్రామంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్

కీసర, జూన్19, ప్రభాతవార్త:

మండలంలోని చీర్యాల పెద్ద చెరువును కబ్జా చేశారు అనడంలో ఏ మాత్రం నిజంలేదని జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్ అన్నారు. పెద్ద చెరువు కబ్జా చేశారు అనడంలో వచ్చిన ఆరోపణలపై సోమవారం చీర్యాల గ్రామంలో తుంగ ధర్మేందర్, ఎంపిపి మల్లారపు లక్ష్మీనారాయణలతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి వైస్ చైర్మన్ మాట్లాడుతూ చీర్యాల పెద్ద చెరువు కబ్జాకు గురి అయిందని, అందులో ఇంటి నిర్మాణాలు చేశారని కొందరు ఆరోపణలు చేశారన్నారు. గత పది సంవత్సరాల క్రితం పెద్ద చెరువును ఆనుకుని ఉన్న వ్యవసాయ భూమిని కొనడం జరిగిందన్నారు. భూమిని కొనుగోలు చేసిన వారిలో కొందరు ఇంటి నిర్మాణాలు చేసుకుని కుటుంబాలతో కలిసి జీవనం సాగిస్తున్నారన్నారు. చెరువు కబ్జాకు గురి అయిందనే ఆరోపణలు అవాస్తవం అన్నారు. చెరువులో అక్రమ నిర్మాణాలు జరిగితే అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. గతంలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పెద్ద చెరువుకు హద్దు రాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధికారులు ఏర్పాటు చేసిన హద్దురాళ్లను తొలగించి స్థానిక సర్పంచ్ తుంగ ధర్మేందర్, ఉపసర్పంచ్ జిల్లాల తిరుమల్‌రెడ్డి, వార్డు సభ్యులు కలిసి చెరువును కబ్జా చేశారనడం సరికాదన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అండదండలతో చీర్యాల గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు అవినీతిని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించడం సరికాదన్నారు. ఆరోపణలు చేసిన వారు గ్రామస్తుల సమక్షంలో నిరూపించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. పాలకవర్గం సభ్యులపై ఆరోపణలు చేసిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికి ఇండ్ల నిర్మాణం చేయాలి

-సిఐటీయు నాయకులు బుస్స చంద్రయ్య

బొంరాస్‌పేట్, జూన్19, ప్రభాతవార్త ః

సిఐటీయు నాయకులు బుస్స చంద్రయ్య నిరుపేదలందరికి ఇంటి స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించి వెంటనే ఇవ్వాలని దుద్యాల్ మండల తహస్దీర్ భీమయ్య గౌడ్‌కు వినతిపత్రం అందించారు. భారతదేశంకు స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న పేదవాడికి సొంత ఇల్లు లేకపోవడం పేదలపై ప్రభుత్వాలకు ఉన్న చిత్తశుద్ధి స్పష్టమౌతుందన్నారు. ఇంటి స్థలాలు కేటాయించి వాటి నిర్మాణం కోసం 10లక్షల రూపాయలు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు గృహలక్ష్మి పేరుతో 3లక్షల ఆర్థికసహాయం చేస్తామని పథకంను ప్రకటించడం జరిగిందని దానిని 5లక్షల రూపాయాలకు పెంచాలన్నారు. ప్రభుత్వ భూములలో నివాసం ఉంటున్న వారిని క్రమబద్దీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు నాయకులు వెంకటయ్య, రమేష్, రాములు, అనంతయ్య, కేశవులు, రాజునాయక్, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సిఐటీయు నాయకులు

గ్రామీణ విద్యార్థులకు ఎమ్మెల్యే చేయూత

- ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి పాలాభిషేకం చేసిన విద్యార్థులు

తాండూరు, జూన్ 19, ప్రభాతవార్త :

గ్రామీణ విద్యార్థులకు తాండూరు ఎమ్మెల్యే ఫైలట్ రోహిత్‌రెడ్డి చేయూతనందిస్తున్నారు. తాండూరు నియోజకవర్గంలోని వివిద ప్రాంతాల నుండి ఆర్టీసి బస్సులలో ప్రయాణించేందుకు ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత బస్ పాస్‌లను జారీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ బస్ పాస్‌లను జారీ చేసేందకు ప్రతి విద్యార్థి ఆర్టీసికి రూ.50 సర్వీసు చార్జీ చెల్లించాల్సి ఉంది. విద్యార్థులు చెల్లించాల్సిన సర్వీస్ చార్జీని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చెల్లించేందకు ముందుకు వచ్చారు. తాండూరు డిపో పరిధిలో సుమారు 10వేల మంది గ్రామీణ ప్రాంత విద్యార్థులు ప్రతి ఏటా బస్ పాస్‌లను తీసుకుంటున్నారని డిపో మేనేజర్ సమత తెలిపారు. 10వేల మంది విద్యార్థులు చెల్లించాల్సిన సర్వీస్ చార్జీ రూ.5లక్షలను సోమవారం ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి డిపో మేనేజర్ సమతకు అందజేశారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పెద్ద మనుసుతో విద్యార్థులకు చేయూతనందించడం పట్ల ఆర్టీసి రీజియన్ రీజనల్ మేనేజర్ శ్రీధర్, తాండూరు డిపోమేనేజర్ సమతలు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. మరోవైపు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న బస్ పాస్‌లకు ఆర్టీసి తీసుకుంటున్న సర్వీస్ చార్జీని రూ.5లక్షలు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆర్టీసి డిపో మేనేజర్‌కు అందించడం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చిత్రపటానికి విద్యార్థులు పాలాభిషేకం చేసి అభిమానాన్ని చాటుకున్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న డిపో మేనేజర్ సమత.

హకీంపేట్-సింగాయిపల్లిలో హరితోత్సవంలో మంత్రి మల్లారెడ్డి

శామీర్‌పేట, జూన్ 19, ప్రభాతవార్త

హకీంపేట్-సింగాయిపల్లి గ్రామాల్లో గల డి మార్క్ క్రికెట్ అకాడమీ గ్రౌండ్‌లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగ హరితోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి విచ్చేసి మొక్కలను నాటారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని జరిగిన హరితదినోత్సవంలో మంత్రి పాల్గొని మొక్కలను నాటారు. సోమవారం మధ్యాహ్నం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని 8,9వార్డులలో గల డిమార్క్ క్రికెట్ అకాడమీలో ఆయన ముందుగా మొక్కలను నాటారు. ఆ తరువాత జరుగుతున్న క్రికెట్ పోటీలను మంత్రి మల్లారెడ్డి తిలకించారు. యువకులను ప్రోత్సహించటానికి తూంకుంట మున్సిపాల్టీలోని 16వార్డుల టీమ్‌లకు క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, వైస్‌చైర్మన్ పి.వాణివీరారెడ్డి, కౌన్సిలర్లు కె.సురేశ్, పి.పాండు, టి.హరిబాబు, పి.నర్సింగ్‌రావుగౌడ్, కె.నర్సింగ్‌రావు, బి.రాజుయాదవ్, ఆర్.పూజభరత్‌సింగ్, ఎస్.రజినివేణుగోపాల్‌రెడ్డి, ఇ.ఉమశ్రీనివాస్, బి.యాదమ్మ నర్సింగ్, కె.ఉమఅంజనేయులు, కమిషనర్ జైతురామ్‌నాయక్, మాజీ ఎంపిపిలు బి.చంద్రశేఖర్‌యాదవ్, నాలిక యాదగిరి, బిఎస్ఆర్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, పలువురు అధికారులు, సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తూంకుంట మున్సిపాల్టీలోని హకీంపేట్-సింగాయిపల్లి గ్రౌండ్‌లో మొక్కలు నాటిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

-రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మహేందర్‌రెడ్డి



చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి.

బొంరాస్‌పేట్, జూన్19, ప్రభాతవార్త ః

ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి బొంరాస్‌పేట్ మండలం ఎన్కెపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ తండ్రి చెంద్రప్పకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందించారు. 2లక్షల 50వేల రూపాయాల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును లబ్దిదారునికి అందించారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వార నిరుపేదలు ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం చేసుకుంటున్న వారికి వైద్య ఖర్చులను అందించి వారికి అండగా ఉంటూ వారికి ఎంతగానో సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు యాదగిరి, ఎన్కెపల్లి సర్పంచ్, నాయకులు పాల్గొన్నారు. -నేడు మండలంలో ఎమ్మేల్యే పట్నం నరేందర్‌రెడ్డి ః తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం నాడు బొంరాస్‌పేట్ మండల దీప్లానాయక్ తాండ(బుర్రితాండ)గ్రామపంచాయతీలో ఉదయం 9గంటలకు మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వార మంజూరైన 17.49లక్షల పనులను పాఠశాలలో మౌలికవసతుల బలోపేతం పనులను విద్యా దినోత్సవం కార్యక్రమం సందర్భంగా ఎమ్మేల్యే ప్రారంభించడం జరుగుతుందని అయన తెలిపారు.

రోడ్డు మంజూరు చేయండి

మర్పల్లి జూన్ 19 ప్రభాతవార్త : మర్పల్లి మండలంలోని పిల్లిగుండ్లా గ్రామం నుండి ఆమ్రదికూర్ధి గ్రామం వరకు 3 కిలోమిటర్ల మెరకు బిటిరోడ్డు పూర్తిగా పాడైపోయిందని మండల ఎం.పి.టిసి.ల సంఘం మాజి అధ్యక్షులు సంజివరెడ్డి తెలిపారు. రోడ్లు పుర్తిగా గుంతలమాయంగా మారడంతో ప్రయానికులు, ద్విచక్ర వాహనదారులు పలు ఇబ్బందులకు గురౌతున్నారని, ప్రమాదలబారిన పడుతున్నారని, రోడ్లు మంజూరి చెయలని జిల్లా కలెక్టర్‌ని కోరినట్లు వారు తెలిపారు.

నేడు పాఠశాలల్లో దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలి

-మండల విద్యాధికారి చంద్రప్ప

కోట్‌పల్లి, జూన్ 19, ప్రభాతవార్త;

కోట్‌పల్లి, బంట్వారం మండల కేంద్రలల్లో అయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగళవారం నాడు ఉదయము 9, గంటలకు దశబ్ది ఉత్సవాలు నిర్వహించి పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగుర వేయడం జరుగుతుందని మండల విధ్యాధికారి చంద్రప్ప తెలిపారు. ఇట్టి కార్యక్రమంకు ఆహ్వానం ప్రోటోకాల్ పాటిస్తూ ఎన్నికైన ప్రజా ప్రతినిధులు అధికారుల ం విద్య దినోత్సవం ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని వారు పేర్కొన్నారు.

సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యం

-టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ ఎండి.రియాజ్

పెద్దేముల్, జూన్ 19, ప్రభాతవార్త: సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి.రియాజ్ అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ జాతీయ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యండి. రియాజ్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ఎంతో కృషిచేసిందని అన్నారు. ప్రస్తుత బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసుగుచెందారని, రానున్న ఎన్నికలలో తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డివై నర్సిములు, మీనాజ్, మల్లప్ప, శ్రీను, ఎల్లప్ప, నర్సిములు పాల్గొన్నారు.

హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటుతున్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

మెక్కలు నాటుతున్న చైర్‌పర్సన్, అధికారులు

దోర్నాల గ్రామంలో హరితహారంలో చెట్లు నాటుతున్న ఎంపిపి విజయలక్ష్మి హనుమంత్ రెడ్డి

సిరిపూరం గ్రామంలో హరితోత్సవంలో భాగంగా మొక్కలు నాటుతున్న ఎంపిపి లలీత

బార్వాద్ గ్రామంలో దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా మొక్కలను నాటుతున్న మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ,

మొక్కలు నాటుతున్న ఎస్ఐ శంకర్.

నాగులపల్లి అటవిప్రాంతంలో మొక్క నాటి నీళ్ళుపోస్తున్న ఎమ్మెల్యే

కొడంగల్‌లో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే

హరితహారంతో పచ్చని తెలంగాణ

వికారాబాద్‌లో...

వికారాబాద్, జూన్ 19, ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణ అందరి బాద్యత అని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం తెలంగాణ హరితోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో, జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, భావితరాలను భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని మొక్కలు నాటడం అలవాటుగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిటిసి అదనపు ఎస్పి మురళీధర, డిటిసి డిఎస్పి విజయ్‌కుమార్, డిఎస్‌బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ బల్వంతయ్య, ఐటిసిసిటి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు, ఆర్ఐ రత్నం తదితరులు పాల్గొన్నారు.

తాండూరు పట్టణంలో..

తాండూరు, జూన్ 19, ప్రభాతవార్త : మానవాళి మనుగడకు చేట్లే జీవనాధారం అని, ప్రతి ఒక్కరు మొక్కలను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తోడ్పాటునందించాలని తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న పిలుపునిచ్చారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హరితదినోత్సవాన్ని తాండూరులో ఉత్సాహంగా నిర్వహించారు. సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, కమిషనర్ శంకర్‌సింగ్, కౌన్సిలర్లతో కలిసి పట్టణంలోని వైస్‌ప్యాలెస్ ఫంక్షన్‌హాల్ నుండి పాలశీతల కేంద్రం వరకు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ స్వప్న మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ పచ్చదనానాకి పెద్దపీట వేశారని అన్నారు. ఇందులో భాగంగానే ప్రతి ఏడాది హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు రత్నమాల, నీరాజా, బోయ రవి, మున్సిపల్ మేనేజర్ నరేందర్‌రెడ్డి, డీఈ రంగనాథం, ఏఈ ఖాజా హుస్సేన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమేష్‌కుమార్, ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ధారూర్ మండలంలో

ధారూర్ జూన్19, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితహారం దినోత్సవం వేడుకలను మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి విజయలక్ష్మి హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ... భావితరాలకు ఆరోగ్యకర వాతావరణ అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం హరితహారం కార్యక్రమం చేపట్టారని ఎంపిపి తెలిపారు. హరితహారం కార్యక్రమంతో కాలుష్యం తగ్గుముఖం పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి విజయ్ నాయక్, మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్, ఎంపిడివో చంద్రశేఖర్, ఎపిఓ సురేష్, ఈసి రమేష్, దోర్నాల సర్పంచ్ సుజాత, వెంకటరామిరెడ్డి, కేరెళ్లి సర్పంచ్ నరసింహా రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్ ,ఫీల్డ్ అసిస్టెంట్ ,గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మర్పల్లి మండలంలో..

మర్పల్లి జూన్ 19ప్రభాతవార్త : నాటిన ప్రతి మొక్కను నీరు పోసి బతికించాలని ఎంపిపి లలీత రామేశ్ అన్నారు. మండలంలో 3500 మొక్కలు వారోత్సవం సందర్భంగా నాటడం జరిగిందని మిగిత మొక్కలు వర్షాలు కురిసిన తరువాత నాటడం జరుగుతుందని అన్నారు. హారితోత్సవం సందర్భంగా మండలంలోని సిరిపూరం గ్రామంలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా రెండు మొక్కలు నాటితే గ్రామాలన్ని హారితమాయంగా మారతాయని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫిసర్ ఆనిత, ఎంపిడి.ఓ రాజమల్లాయ్య, రాములు. మహేష్ కుమార్, ఎ.పి.ఓ అంజిరెడ్డి, సర్పంచ్ మల్లాయ్య, సర్పంచ్ సుధాకర్ రెడ్డి, భాస్కర్, వెంకటయ్య, మల్లేష్, సాజిద్ మరియు250 మంది కూలిలు పాల్గొన్నారు.

కోట్‌పల్లి మండలంలో..

కోట్‌పల్లి, జూన్ 19, ప్రభాతవార్త; కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్, బీరోల్, తదితర గ్రామాలల్లో సోమవారం నాడు ఉద్యమంలా మొక్కలు నాటే కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బార్వాద్ గ్రామంలో కోట్‌పల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మినారాయణ, టెక్నికల్ అసిస్టెంట్, హరిప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్, అనంతయ్య ,పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్ మండలంలో..

బొంరాస్‌పేట్, జూన్19, ప్రభాతవార్త ః హరితహారం కార్యక్రమంలో భాంగా బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐ శంకర్, ఎంపిడిఓ పాండునాయక్, ఎపిఓ మల్లికార్జున్ పోలీస్‌సిబ్బందితో కలిసి హరితహరం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలో 150 మొక్కలను నాటడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంనిర్వహిస్తున్న హరితహరంలో భాగంగా మొక్కలను నాటడం జరిగిందన్నారు. మొక్కలు నాటడం ద్వార మానుషులకు ప్రణావాయువు లబి. స్తుందన్నారు. ప్రతిఒక్కరు మొక్కలు నాటేందుకు కృషిచేయాలని అన్నారు. ఈ కా ర్యక్రమంలో పోలీస్‌సిబ్బంది ఎఎస్ఐ కమల్‌రెడ్డి, కృష్ణయ్య, కానిస్టేబుల్స్ నర్సిములు, కన్నయ్య, శ్రీనివాస్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి, పిఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దేముల్ మండలంలో..

పెద్దేముల్, జూన్ 19, ప్రభాతవార్త: సకల జీవ కోటికి చెట్లు ఎంతో కీలకమని, ప్రతిఒక్కరు పచ్చని మొక్కలు నాటి వాటిని కంటికి రెప్పల కాపాడాలని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. హరితహరం కార్యక్రమంలో సోమవారం పెద్దేముల్ మండలం నాగులపల్లి అటవీప్రాంతంలో తాండూరు పారెస్ట్ రేంజ్ ఆఫిసర్ శ్యాంసుందర్‌రావు అధ్వర్యంలో ఎమ్మెల్యే మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ అంతరించిపోతున్న అడవులకు పునురుజ్జీవం పోయడం, ఫల, ఔషధ మొక్కలు పెంచి ఆరోగ్యవంతమైన తెలంగాణగా మార్చాలనే ఉద్దేశ్యంతో సిఎం కేసిఆర్ హరితహరం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. తాండూరు నియోజకవర్గంలో ఎటు చూసిన పచ్చదనం పరిడవిల్లుతుందని, లక్షలాది మొక్కలు ప్రాణం పోసుకున్నాయని రొడ్డుకు ఇరువైపులా ప్రభుత్వ స్థలాలు, గ్రామాలు, ప్రైవేటు విద్యాసంస్థల